సింగరేణి ఏరియా ఎస్టీ ఉద్యోగుల
లైజన్ ఆఫీసర్‌గా సతీష్...

- నియామక పత్రం అందజేసిన ఏరియా జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి.
- సింగరేణి సంస్థ పురోగమిస్తే ఉద్యోగులందరూ పురోగతి సాధించినట్లే! .
- ఎస్టి ఉద్యోగుల హక్కుల సాధనకై కృషి చేస్తా : నూతన ఎస్టి ఉద్యోగుల లైజన్ ఆఫీసర్ సతీష్ వెల్లడి.

మణుగూరు రూరల్ నవంబర్ 6 (విజయం న్యూస్): సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ఎస్టి ఉద్యోగుల సంఘం ఏరియా లైజన్ ఆఫీసర్‌గా పీకే ఓసి బేస్ వర్క్ షాప్ ఇంజనీర్ ఇస్లావత్ సతీష్‌కు ఏరియా జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి అధికారిక నియామక పత్రాన్ని అందజేశారు. పీవీ కాలనీలో జరిగిన ఒక కార్యక్రమంలో జిఎం శ్రీ జి వెంకటేశ్వర రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంక్షేమానికి ఎల్లవేళలా తన సహకారం ఉంటుందని అదేవిధంగా అన్ని రంగాల్లో సింగరేణి సంస్థ పురోగతి సాధిస్తే సంస్థలో పనిచేస్తున్న అన్ని వర్గాల ఉద్యోగులు కూడా సంతోషంగా ఉంటారని ఆ ఫలాలు అనుభవిస్తారని ఆ దిశగా సింగరేణి ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు ప్రమాద రహిత సింగరేణికై ప్రతి ఒక్కరు పాటుపడాలని ఆయన కోరారు. ఏరియా లైజన్ ఆఫీసర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఇస్లావ సతీష్ మాట్లాడుతూ సింగరేణిలో గిరిజన ఉద్యోగుల రూల్ ఆఫ్ రిజర్వేషన్ అప్లై చేయించడం, బ్యాక్ లాగ్ పోస్టులు భర్తీకి కృషి చేయటం, గిరిజన ఉద్యోగులు ఉద్యోగ పరమైన సమస్యలను సింగరేణి యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తారని తనకు బాధ్యతలు అప్పగించిన సింగరేణి యాజమాన్యానికి ఎంతగానో ప్రోత్సహిస్తున్న సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘాలకు శ్రేయోభిలాషులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

సింగరేణి ఎస్టీ ఉద్యోగుల సంఘం ఏరియా కమిటీని ఏరియా అధ్యక్షులు మాలోత్ రాముడు జిఎంకి పరిచయం చేయడంతో పాటు కృతజ్ఞత పూర్వక భావంతో గిరిజన ఉద్యోగుల ఆధ్వర్యంలో జిఎం జి వెంకటేశ్వర్ రెడ్డి ని, లైజన్ ఆఫీస్ సరిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అభినందిస్తూ సతీష్‌ని పుష్పగుచ్చం శాలువాతో ఉద్యోగులు అధికారులు ఇరువురిని ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో ఏరియా ఏజీఎం సివిల్ ధనసిరి వెంకటేశ్వర్లు, ఎస్టి ఉద్యోగుల కేంద్ర కమిటీ కార్య నిర్వాహక అధ్యక్షులు పంతులు, ప్రధానకార్యదర్శి భూక్యా నాగేశ్వరావు, కార్పొరేట్ ఏరియా లైజన్ ఆఫీసర్ హతిరం, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బానోత్ కృష్ణ , వెంకట్రరామ్, ఉపాధ్యక్షులు శంకర్ ,కాశాధికారి దశరథ్, ఏరియా అధ్యక్షులు మాలోత్ రాముడు , జగన్, వట్టం కృష్ణ,నరసింహరావు ,హరిలాల్, దళ్ సింగ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు,

పేద గిరిజన విద్యార్థికి
ఆపన్న హస్తం అందించిన ఎంపీ వద్దిరాజు

- ప్రభుత్వ మెడికల్ కాలేజీలో సీటు సాధించిన గణేష్
- కాలేజీ,హాస్టల్ ఫీజులకు రూ.1,48,000 సాయం చేసిన ఎంపీ రవిచంద్ర

ఖమ్మం, నవంబర్ 6(విజయంన్యూస్): ఎంపీ వద్దిరాజు సాయానికి కృతజ్ఞతలు తెలిపిన గణేష్, తండ్రి భోజ్య, కుటుంబ సభ్యులు ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించిన పేద గిరిజన విద్యార్థి గణేష్‌కు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆపన్న హస్తం అందించారు.కాలేజీ,హాస్టల్ ఫీజుల కోసం రూ.1,48,000 సాయమందించారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం ఇనుగుర్తికి పక్కనే ఉన్న వీరారెడ్డి పల్లికి చెందిన బదావత్ భోజ్య కుమారుడు గణేష్ మొదటి నుంచి కూడా చదువులో చాలా చురుకైన వాడు.మహబూబ్ నగర్ లోని గిరిజన గురుకులంలో ఇంటర్ పూర్తి చేసిన ఆయన జాతీయ స్థాయిలో జరిగే నీట్ పోటీ పరీక్షలో 600 మార్కులకు గాను 496 మార్కులు సాధించాడు.దీంతో,మెడికల్ కౌన్సెలింగ్‌లో నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో గణేష్‌కు ఎంబీబీఎస్ సీటు లభించింది.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఫీజులు కట్టలేని పరిస్థితిలో తన తండ్రి

భోజ్య, కుటుంబ సభ్యులతో పాటు ఎంపీ రవిచంద్రను కలిసి విషయం చెప్పగా, ఆయన వెంటనే సానుకూలంగా స్పందించి ఫీజు మొత్తాన్ని అందజేశారు. గణేష్‌కు వద్దిరాజు శుభాకాంక్షలు తెలిపి, మంచి డాక్టర్‌గా రాణించాల్సిందిగా హితవు పలుకుతూ ఆశీర్వదించారు.

మునుగోడు గెలుపుతో
బి.ఆర్.ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు

మణుగూరు నవంబర్ 6 (విజయం న్యూస్): మునుగోడు ఉప ఎన్నికల్లో బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఘన విజయం సాధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పెనపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం నాడు మణుగూరులో బీ ఆర్ ఎస్ పార్టీ శ్రేణులకు సంబరాలు చేయాలని పిలుపు మేరకు మణుగూరులో తెలంగాణ భవన్ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం నందు టపాసులు కాల్చి సంబరాలు జరిపినారు ఈ సందర్భంగా మణుగూరు జడ్పిటిసి పోశం నరసింహారావు మాట్లాడుతూ... గుజరాత్ గులాములకు తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి జరిగిన పోరాటంలో ఘనవిజయాన్ని తెలంగాణ ప్రజలు సాధించారన్నారు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ వెంటే ఉన్నారని మరోసారి రుజువైందన్నారు దేశంలోని ఎక్కడా లేని సంక్షేమ పథకాలను మన రాష్ట్రంలో అమలు చేస్తున్న గుజరాత్ కులంలో నేడు వాటికి అడ్డుకట్ట వేయాలని ఎన్నో కుట్రలు పన్నిన విఫలమయ్యాయి అన్నారు తెలంగాణలో బిజెపి పని అయిపోయిందని ఎన్నికలు మునుగోడు ప్రజలు సీఎం కేసీఆర్ని ఆశీర్వదిస్తూ టిఆర్ఎస్ పార్టీని స్వాగతిస్తున్నారని అన్నారు రాబోయే

సార్వతిక ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బిజెపి మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో తెలంగాణ ప్రజలు లేరని మునుగోడు రుజువు చేసిందని ఆయన అన్నారు దేశ రాజకీయాల్లో కూడా సీఎం కేసీఆర్ నేతృత్వంలోనే టిఆర్ఎస్ పార్టీ కచ్చితంగా ప్రధాన పాత్ర పోషించనున్నదని ఈ దేశానికి తెలంగాణ ఒక దిక్సూచికగా నిలవనున్నదని స్పష్టం చేశారు తెలంగాణలో కాంగ్రెస్ బిజెపిలకు స్థానం లేదని తెలంగాణలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మరోసారి స్పష్టమైందని అన్నారు ఈ విజయం ద్వారా ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వం పైన ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని గత కొంతకాలంగా ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు ప్రజలే ఓటు రూపంలో సమాధానం చెప్పారు అన్నారు ఎవరు ఎన్ని కుట్రలు పన్నినా ఎప్పటికీ ధర్మం గెలుస్తుందని మునుగోడు ప్రజలు నిరూపించారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో తాతా మాధవి రమాదేవి తదితరులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

సతులకు పదవులతో... పతులదే పెత్తనం

- ఇంటికే పరిమితమౌతున్న కొందరు మహిళ ప్రజా ప్రతినిధులు...
- భూ దందాలు సెటిల్మెంట్లలో తలదూరుస్తున్న వారి పతులు..
- పనులు చేయాలంటూ అధికారులను బెదిరిస్తున్న వైనం...!
- ఏదో చేస్తారని ఓట్లు వేసి గెలిపిస్తే నిరాశ కల్పిస్తున్న వార్డు మెంబర్లు....



మణుగూరు, నవంబర్ 06 (విజయం న్యూస్): మహిళల సాధికారత నినాదం ఆచరణలో అమలుకావడంలేదు అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు ఆధునిక సమాజంలో రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లు వివిధ పదవులను స్వేచ్ఛగా అనుభవించలేక పోతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని 14 పంచాయతీలలో సుమారు యాభై శాతం మహిళలకు రిజర్వేషన్లలో భాగంగా తమ వార్డులను అభివృద్ధి పదంలో నడిపిస్తామని ప్రతిజ్ఞ చేసిన మహిళా ప్రజాప్రతినిధులు తమ భర్తల కారణంగా అభివృద్ధి పనులు చేయడంలో వెనకడుగు వేస్తున్నారు. తద్వారా మణుగూరు మండలంలోగల పంచాయతీలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయి. మహిళా వార్డు మెంబర్లపై నమ్మకంతో వారికి ఓట్లు వేసి గెలిపిస్తే వారి భర్తల కారణంగా వంటింటికే పరిమితమవుతున్నారని సమాచారం. ఇదే పరిస్థితి కొనసాగితే భవిష్యత్తులో రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన ఓటర్లు పునరాలోచన చేసే పరిస్థితి ఏర్పడనుంది. మహిళా అభ్యర్థులకు ఉన్న మంచితనం మరి సేవా తత్వాన్ని దృష్టిలో పెట్టుకొని పంచాయతీ ప్రజలు తమ వార్డుల అభివృద్ధి తమ సమస్యల పరిష్కారానికి ఈ మహిళా ప్రజా ప్రతినిధులు నిరంతరం శ్రమిస్తారని ఆశతో ఓట్లు వేస్తే.. వారిని కీలుబొమ్మలుగా మార్చి పతులు చేస్తున్న పెత్తనం పట్ల అనేక సందర్భాల్లో ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులైన సతుల పేరు చెప్పుకొని పతులు చేస్తున్న పెత్తనం శృతి మించిపోతోంది. సతుల పదవులను అడ్డు పెట్టుకొని పతులు అధికారుల పాలన విషయాల్లో కూడా జోక్యం చేసుకుంటూ.. తమకు అనుకూలంగా పనులు చేయాలని బెదిరిస్తున్నారంటే అధికార పార్టీ నేతలు అండదండలు వారికి పుష్కలంగా ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ నేతల అండదండలు చూసుకుని.. సతుల పదవులను అడ్డుపెట్టుకొని ఇష్టా రాజ్యాంగ వ్యవహరిస్తున్న పతుల ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే ఆ పార్టీలు అప్రతిష్ట పాలయ్యే అవకాశం లేకపోలేదు. పంచాయతీ కార్యాలయాల్లో ఏ అధికారితో ఎటువంటి పని అవుతుందో అని కనీస అవగాహన కూడా లేనట్టు వారిపతులే అధికారులతో మాట్లాడి సంబంధిత పనులు చేయిస్తున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పంచాయతీలలో ఏ సమస్య ఉన్నా ఫోన్ సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేద్దామనుకుంటే వారి భర్తలే మాట్లాడుతున్నారని జనం వాపోతున్నారు. అధికారిక సమావేశాల్లో సభల్లో మహిళా ప్రజాప్రతినిధులకు బదులు వారి భర్తల పెత్తనమే నడుస్తుంది కేవలం అధికారులను హరించడానికి సతుల పక్కన పతుల పేర్లు కూడా పెట్టుకుంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వార్డులలో సమస్యలపై మహిళా ప్రజాప్రతినిధులు అధికారుల తో మాట్లాడటం మానేసి పతులతో ఫోన్లు చేయించి పనులు కానిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఏదైనా పని సరైన సమయానికి చేయకుంటే అధికారుల పట్ల బెదిరింపులకు పాల్పడుతున్నట్టు తెలుస్తుంది ఈ విషయాన్ని అధికారులు బయటకు చెప్పుకోలేక మదన పడుతున్నారని బహిరంగంగానే ప్రచారం జరుగుతుంది. కొత్త ఇంటి నిర్మాణాలు చేపట్టాలన్న పాత ఇంటి యజమానుల పేర్లు మార్పిడి చేయాలన్న ఇతరాత్ర చిన్నచిన్న పనులు కూడా భర్తలే అధికారులపై పెత్తనం చెలాయిస్తున్నట్లు తెలుస్తుంది. మణుగూరు పంచాయతీల పరిధిలో ఎన్నుకోబడిన మహిళా ప్రజాప్రతినిధులకు వారి వారి పరిధి ఎక్కడ నుండి ఎక్కడ వరకు ఉందో అక్కడ ఉన్న సమస్యలు ఏమిటి..? ఏ అధికారితో మాట్లాడితే సమస్యలు పరిష్కారం అవుతాయి.. అనే వాటిపై కనీస అవగాహన కూడా కొరవడినట్టు తెలుస్తుంది. అభివృద్ధి పరంగా ఏం చేస్తే అభివృద్ధి జరుగుతుంది అనే విషయంలో అనుభవం ఉన్న వారితో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తే కనీసం వార్డు సమస్యలు తెలుస్తాయని ప్రజలు కోరుతున్నారు. మహిళలకు పాలనాపరమైన అన్ని విషయాలు తెలియాలి కానీ కొన్నిచోట్ల వారికి పంచాయతీలో ఏ పనులు చేసాము అనే విషయం కూడా కొంతమంది మహిళా ప్రజాప్రతినిధులకు తెలియదనే వాదన ఉంది ఇకపోతే కొందరు మహిళ ప్రజా ప్రతినిధులు తమ దైన శైలిలో రాణిస్తున్నారని చెప్పుకోవచ్చు అధికారులను ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కొందరు మహిళా ప్రజాప్రతినిధులు ప్రయత్నం చేస్తున్నారు. ఈ పతుల తంతు ఇలాగే కొనసాగితే రానున్న కాలంలో మహిళా అభ్యర్థులకు ప్రజాదారణ పూర్తిగా తగ్గిపోయే అవకాశం లేకపోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు.



అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు లారీలు సీజ్

- పర్మిట్లేకుండా తోలకాలు చేపట్టొద్దని పోలీసుల ఆదేశం...
- 'విజయం' పత్రిక కథనానికి స్పందన...

ఖమ్మం రూరల్, నవంబర్6(విజయంన్యూస్): ఖమ్మం రూరల్ జరుగుతున్న అక్రమ మట్టి దందాపై అధికారులు నజర్ ప్రకటించారు. విజయం తెలుగు దినపత్రికలో అక్రమాలపై వరస కథనాలు ప్రచురితం చేస్తుండగా, ఆదివారం 'అరెకోడులో అక్రమంగా మట్టి దందా.. పట్టించుకుని అధికారులు' అనే కథనానికి ఖమ్మం రూరల్ మండల స్థాయి అధికారులు స్పందించారు. తక్షణమే అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలను పట్టుకుని సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే ఖమ్మం రూరల్ మండలంలోని ఆరెకోడు రెవెన్యూ పరిధిలోని చింతపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 393/పీ ప్రభుత్వ భూమి నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న మూడు లారీలను పోలీసులు ఆదివారం సీజ్ చేశారు. 'అధికారుల ఆదేశాలు భేఖాతర్' అనే శీర్షికతో పలు పత్రికల్లో ఆదివారం కథనాలు ప్రచురితం కావడంతో స్పందించిన రూరల్ పోలీసులు ఆదివారం రోడ్ పర్మిట్ లేకుండా నేషనల్ హైవేకు మట్టిని తరలిస్తున్న మూడు లారీలను సీజ్ చేశారు. ఈ కథనాలపై మైనింగ్ అధికారులకు గ్రామస్తులు సమాచారం అందించినా వారి నుంచి సరైనా స్పందన లేకపోవడంతో పోలీసులు రంగంలోకి దిగి అక్రమ

మట్టి తోలకాలకు అడ్డుకట్ట వేశారు. నేషనల్ హైవే కాంట్రాక్టర్ తో మైనింగ్ అధికారులు లాలూచి పడి మట్టి తోలకాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చింతపల్లి గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. చింతపల్లి గ్రామం చుట్టు ప్రభుత్వం నిర్మించిన ఆర్అండ్బీ రహదారులను నేషనల్ హైవేకి మట్టిని తోలుతున్న లారీల కారణంగా ధ్వంసం అవుతున్నాయని పలుమార్లు అధికారులకు మొరపెట్టుకున్నా ఎవరూ స్పందించలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రూరల్ పోలీసులు లారీలను సీజ్ చేసి ముందడుగు వేశారని వారు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్నేహపూర్వక న్యాయ సేవలు అందిస్తాం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్. శ్రీనివాస్ రావు

ఖమ్మం, నవంబర్ 6(విజయంన్యూస్): ఖమ్మం జిల్లా న్యాయసేవాధికార సంస్థ ద్వారా బాలలకు స్నేహపూర్వక న్యాయ సేవలు అందిస్తామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. శ్రీనివాస రావు అన్నారు. ఆదివారం జిల్లా న్యాయసేవాధికార సంస్థ అధ్వర్యంలో ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణ పురంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో నూతన తరహా న్యాయ అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ, బాలలు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల మాట వినడం వారిని గౌరవించడమేనని అన్నారు. కౌమార దశలో పిల్లలను అనేక చెడు అంశాలు ఆకర్షిస్తాయని, వాటి నుండి దృష్టి మళ్ళించే ప్రయత్నంచేసే తల్లిదండ్రులు వారికి శత్రువులుగా కనిపిస్తారని, కాని సమయం గడిచే కొద్ది జరిగిన నష్టం తెలుసుకుంటారని, అప్పటికి పరిస్థితులు చేయిదాటే అవకాశం ఉంటుందని, అందుకే తల్లిదండ్రుల మాటలు విధిగా గౌరవించాలని హితవు పలికారు. వరకట్న నిషేధ చట్టం, భ్రూణ హత్యల గురించి వివరించారు. ఉన్నత లక్ష్యం ఏర్పరచుకొని, లక్ష్య సాధన దిశగా కృషి చేయాలన్నారు. చదువుతోనే మంచి భవిష్యత్తు అని ఆయన తెలిపారు. మంచి ఆలోచనలు చేయాలని, వచ్చిన ఆలోచనలు వెంటనే ఆచరణలో పెట్టాలని అన్నారు.

న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అబ్దుల్ జావిద్ పాషా మాట్లాడుతూ, బాలల అభ్యున్నతికి వివిధ ప్రభుత్వ శాఖలు వున్నాయని, వాటిని ఒక చోట చేర్చి, వాటి పని తీరు, ఆయా శాఖల ద్వారా పొందే ప్రయోజనాలను తెలియ

జేయడమే ఈ అవగాహన సదస్సు ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. మనుషులందరికీ సమస్యలు వస్తాయని, అయితే బాలులకు సమస్యలు వచ్చినప్పుడు ఎవరిని ఆశ్రయించాలో తెలిసివుండాలని, ఈ అవగాహన సదస్సుతో చైతన్యం కల్గిస్తామన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మొదలుకొని, మండల న్యాయసేవాధికార సేవా సంస్థల పనితీరును న్యాయమూర్తి వివరించారు. తాను చెప్పిన విషయాలపై ప్రశ్నలు వేసి, పిల్లల నుండి జవాబులు రాబట్టారు. సదస్సులో విద్య, సఖి, షీ టీం&భరోసా, జిల్లా న్యాయసేవాధికార సంస్థ, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్, చైల్డ్ లైన్ లకు సంబంధించి స్టాల్స్ ఏర్పాటుచేసి, వారి సేవల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి టి. విష్ణు చందన, చైల్డ్ లైన్ జిల్లా కో-ఆర్డినేటర్ కె. శ్రీనివాస్, కళాశాల ప్రత్యేక అధికారిణి అయేషాబేగం, డిఎంఓ రాజశేఖర్, న్యాయవాది ఇమ్మడి లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

విజయం
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం

బీజేపీ పతనం మొదలైంది..

- నేడు ఉప ఎన్నికల ఫలితాలే నిదర్శనం
- ప్రభుత్వ విప్ రేగా కాంతారావు...

మణుగూరు నవంబర్ 6 (విజయం న్యూస్): మునుగోడు ఉప ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి కూసుగుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ ఘనవిజయం సాధించడం పట్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆదివారం నాడు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగ రేగా కాంతారావు మాట్లాడుతూ... గుజరాత్ గులాంలకు తెలంగాణ ప్రజల ఆత్మగౌరానికి జరిగిన పోరాటంలో ఘన విజయాన్ని తెలంగాణ ప్రజలు సాధించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ వేంటే ఉన్నారని రుజువైందన్నారు. దేశంలోని ఎక్కడ లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్న గుజరాత్ గులాములు నేడు వాటికి అడ్డుకట్ట వేయాలని ఎన్నో కుట్రలు పన్నిన విఫలమయ్యాయని అన్నారు. తెలంగాణలో బిజెపి పని కతం అయిందన్నారు. ఎన్నికల మునుగోడు ప్రజలు సీఎం కేసీఆర్ ని ఆశీర్వదిస్తూ బి ఆర్ ఎస్ పార్టీని స్వాగతిస్తున్నారని అన్నారు, రాబోవు ఎన్నికల్లో కూడా బీ ఆర్ ఎస్ పార్టీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని బిజెపి మాయమాటలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరని మునుగోడు రుజువు చేసిందని తెలిపారు, దేశ రాజకీయాల్లో కూడా సీఎం కేసీఆర్ నేతృత్వంలోని బి ఆర్ ఎస్ పార్టీ కచ్చితంగా ప్రధాన పోషించనున్నదని, ఇది దేశానికి తెలంగాణ ఒక దిక్సూచిగా నిలవదున్నదని స్పష్టం చేశారు, తెలంగాణలో కాంగ్రెస్ బిజెపిలకు స్థానం లేదని తెలంగాణలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ మాత్రమేనని మరోసారి స్పష్టమైందని అన్నారు, ఈ విజయం ద్వారా ప్రజలకు సీఎం కేసీఆర్ నాయకత్వం పైన ఉన్న విశ్వాసానికి నిదర్శనం అని నిలిచిందని గత కొంతకాలంగా ప్రభుత్వంపై ప్రతి పక్షాలు చేసిన విమర్శలకు ప్రజలే ఓట్ల రూపంలో సమాధానం చెప్పారన్నారు, ఎవరెన్ని కుట్రలు, పన్నిన ఎప్పటికీ ధర్మం గెలుస్తుందని మునుగోడు ప్రజలు నిరూపించారని ఆయన తెలిపారు, బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషిచేసిన పార్టీ శ్రేణులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

బాలికలకు బాసటగా కస్తూరిబా విద్యాలయాలు

- అందుబాటులోకి గుణాత్మక విద్య
- నిరంతర బోధన, పర్యవేక్షణ

ఏన్కూరు, నవంబర్ 6(విజయం న్యూస్): దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వం 2004లో ప్రవేశపెట్టిన కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు బాలిక విద్యాభివృద్ధికి బాసటగా నిలుస్తున్నాయి. ప్రాథమిక స్థాయిలో బడి మానేసిన బాలికలు, బడిలో చేరని బాలికల్లో చదువు కొనసాగించేందుకుగాను, వారికి గుణాత్మక విద్యను అందించటానికి గాను ఈ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఏర్పాటు చేశారు. దేశవ్యాప్తంగా 4982 విద్యాలయాలు ఉండగా తెలంగాణ రాష్ట్రంలో 696 ఖమ్మం జిల్లాలో 14 విద్యాలయాలు ఉన్నాయి. జిల్లాలో సుమారు 4000 మంది బాలికలు విద్యను అభ్యసిస్తున్నారు. పేద బాలికలకు ఈ విద్యాలయాలు

ఒక వరం లాంటివి. ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్‌లు, ఉచిత విద్య, ఉచిత భోజనం, స్పోర్ట్స్ మెటీరియల్, మెడికల్ సౌకర్యం, వృత్తి విద్య కోర్సులు, తదితర అవకాశాలు కల్పిస్తారు. ఏన్కూరులోని కస్తూరిబా బాలికల విద్యాలయం 50 మంది బాలికలతో ప్రారంభమై నేడు 360 మంది బాలికలతో విద్యాలయం కలకల్లాడుతున్నది. ప్రస్తుతం ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. నిరంతర బోధన పర్యవేక్షణతో బాలికలు కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు సాధిస్తూ విద్యాలయానికి పన్నెతెస్తున్నారు. విద్యాలయంలో వసతుల ఏర్పాటుకు విద్యాభివృద్ధికి స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. 2021-22 విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్లో అత్యుత్తమ

ర్యాంకులు సాధించారు. జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు విద్యార్థులు అందు కున్నారు. బాలికలు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో, వివిధ పోటీల్లో తమ ప్రతిభను కనబరుస్తూ పలువురి మన్ననలను పొందుతున్నారు. విద్యాలయ స్పెషలాఫీసర్ ఉషారాణి, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జర్పల వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయునులు, సిబ్బంది

కృషితో బాలికలు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ పోటీల్లో ప్రతిభను కనబరుస్తూ ముందుకు దూసుకెళుతున్నారు. బాలికల ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకుంటున్నారు.

అక్షరాల తోవ సాహితీ సంస్థకు
సాహితీ పురస్కారం

- మాజీ కేంద్రమంత్రి సి.వేణుగోపాలాచారి చేతుల ముందుగా పురస్కారం అందుకున్న నామా పురుషోత్తం

ఖమ్మం, నవంబర్ 6(విజయంన్యూస్): నాలుగేళ్లుగా సాహిత్యంలో విశేష కృషి గావిస్తున్న అక్షరాల తోవ సాహితీ సంస్థకు తాళ్లూరి లక్ష్మీనారాయణ- సుభాషిణి స్మారక సాహితీ పురస్కారం లభించింది. ఈ మేరకు హైదరాబాద్ లో ఆదివారం జరిగిన అక్షర కౌముది సాహితీ సేవా సంస్థ తృతీయ వార్షికోత్సవంలో పురస్కారాన్ని అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం అందుకున్నారు. మాజీ కేంద్ర మంత్రి, బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ సి.వేణుగోపాల చారి, సరస్వతి ఉపసకులు దైవజ్ఞ శర్మ, ప్రముఖ కవి నాలేశ్వరం శంకరం చేతుల మీదుగా పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు విశ్వ విద్యాలయం చిత్రవాణి డిప్యూటీ డైరెక్టర్ ఐనంపూడి శ్రీలక్ష్మి, నేషనల్ బుక్ ట్రస్ట్ ఉప సంపాదకులు పట్టిపాక మోహన్, తెలుగు భాషా చైతన్య సమితి సంస్థ అధ్యక్షులు బడే సాబ్, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, పురస్కార ప్రదాత తాళ్లూరి వెంకట కృష్ణ , అక్షర కౌముది సంస్థ అధ్యక్షుడు తులసి వెంకట రామణాచార్యులు, ప్రధాన కార్యదర్శి మూర్తి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం

కల్లూరు నవంబర్06(విజయం న్యూస్): పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన తాళ్లూరి బాలకృష్ణ ఇటీవల గుండెపోటుతో మరణించి న విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు మిత్రుని కుటుంబానికి

అండగా ఉంటా మని ముందుకు వచ్చారు. 2005 ఏన్కూర్ గురుకుల పాఠశాలలో చదువుకున్న బాలకృ ష్ణ స్నేహితులు అందరూ కలిసి ఆర్థిక చేయూత నందించాలని నిర్ణయించుకున్నారు. 70 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించా రు. భవిష్యత్తులో ఏ కష్టం వచ్చినా అండగా ఉంటాం అధైర్యపడకండి మేమున్నామంటూ బాలకృష్ణ భార్య పిల్లలకు ధైర్యాన్ని కల్పించారు. కార్యక్రమంలో జి.సందీప్, రాజా,అంజి, హుస్సేన్ పాల్గొన్నారు.

మునుగోడులో తెరాస విజయంపై
పొంగులేటి హర్షం

ఖమ్మం: మునుగోడు ఉప ఎన్నికలో తెరాస పార్టీ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయంపై తెరాస రాష్ట్ర నాయకులు, ఖమ్మంమాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ప్రత్యర్థి పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నినా ఓటర్లు అభి వృద్ధికే పట్టంకట్టారని పేర్కొన్నారు. భవిష్యత్తులో రాబోయే ఎన్నికల్లోనూ కారు జోరు కొనసాగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెరాస పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషిచేసిన ప్రతిఒక్కరికి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తరుపున కృతజ్ఞతలు పొంగులేటి తెలిపారు.

కార్మికులు సంక్షేమ పథకాలను
సద్వినియోగం చేసుకోవాలి

- అసిస్టెంట్ లేబర్ కమిషనర్ వెంగమ్మ

ఖమ్మం, నవంబర్ 6విజయం న్యూస్): ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ అడ్డా పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 47వ డివిజన్లో నూతనంగా కార్యాలయ ప్రారంభించి అనంతరం సభలో కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్మికులందరూ కార్మిక బీమా ని మరియు ఈశ్రమ పథకాలలో నమోదు కావాలని నమోదైన ప్రతి ఒక్కరు 5 సంవత్సరం తర్వాత రెన్యువల్ చేయించుకోవాలని సూచించారు. కార్మికులు అందరూ సమైక్యంగా ఉంటూ మన సమస్యలను పరిష్కరించుకోవాలని, ఎటువంటి చెడుఅలవాట్లకు బానిసలు కాకుండా కష్టపడి సంపాదించిన డబ్బులు వృధా చేయకుండా తమ తమ కుటుంబాల ఎదుగుదలకు చేయూతనందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎర్ర శ్రీకాంత్, శ్రీనివాసరావు, గాంధీ చౌక్ అడ్డ అధ్యక్షులు పావురాలు నాగేశ్వరరావు, జంగం నరేష్, కిట్టు, కృష్ణారెడ్డి, యాకూబ్, సీనియర్ పెయింటింగ్ వర్కర్స్ మరియు బిల్డింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ వెంటే మునుగోడు

- అధర్మంపై ధర్మం విజయం, ప్రజాస్వామ్యం గెలిచింది
- ఏ ఎన్నిక వచ్చినా టీఆర్ ఎస్ దే గెలుపు
- కుట్రదారులకు చెంప పెట్టు, అభివృద్ధికి బ్రహ్మరథం
- కేసీఆర్ భరోసాతో చరిత్రాత్మక తీర్పు
- టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు

ఖమ్మం, నవంబర్ 6(విజయంన్యూస్): తెలంగాణాలో ఏ ఎన్నిక వచ్చినా టీఆర్ఎస్ దే గెలుపని, యావత్ సమాజం కేసీఆర్ వెంటేనని మునుగోడు విజయంతో మరోసారి రుజువైందని టీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఆదివారం ఇక్కడ ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మునుగోడులో ప్రజాస్వామ్యాన్ని అందలం ఎక్కించారని అన్నారు. ప్రత్యర్థి పార్టీపై టీఆర్ఎస్ ధర్మ పోరాటం చేసి, అధర్మంపై విజయదుందుభి మోగించిందని అన్నారు. సీఎం కేసీఆర్ భరోసాతో మునుగోడు ప్రజలు చరిత్రాత్మక తీర్పు ఇచ్చారని తెలిపారు. మునుగోడు ఉప ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభంజనాన్ని ముందుగా ఊహించిందేనని ఎంపీ నామ చెప్పారు. ఈ ఎన్నికల్లో ప్రత్యర్థి అహంకారం ఓడి ,మునుగోడు ప్రజల ఆత్మ గౌరవం గెలిచిందని అన్నారు. ప్రత్యర్థి పార్టీలు ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, ప్రలోభాలతో నియంతృత్వంతో వ్యవహరించినా టీఆర్ఎస్ అద్భుత విజయాన్ని సొంతం చేసుకుందన్నారు. ప్రత్యర్థి పార్టీ కుట్రలకు ఈ తీర్పు చెంప పెట్టులాంటిదని అన్నారు. మొదటి రౌండ్ నుంచి మంచి ఆధిక్యాన్ని ప్రదర్శించి ఘన విజయంతో విజయకేతనం ఎగురవేసిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి అభినందనలు తెలుపుతున్నట్లు నామ పేర్కొన్నారు. ప్రలోభాలకు లొంగకుండా టీఆర్ఎస్ కు పట్టం కట్టిన మునుగోడు ఓటర్లకు అభినందనలు అన్నారు. మునుగోడు ఫలితంతో దేశంలో బీఆర్ఎస్ జైత్రయాత్ర ప్రారంభమైందన్నారు. కేవలం డబ్బు, అహంకారంతో పదవికి రాజీనామా చేసి, పార్టీకి ద్రోహం చేసిన ప్రత్యర్థికి మునుగోడు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని అన్నారు. ప్రత్యర్థి పార్టీలు చేసిన ప్రలోభ ప్రచారాలను ప్రజలు తిప్పికొట్టి, కేసీఆర్‌కు మునుగోడును బహుమానంగా ఇచ్చారని నామ అన్నారు. మునుగోడు ప్రజలు కేసీఆర్ ను గుండెల్లో పెట్టుకొని పార్టీని కాపాడుకున్నారని అన్నారు. ఏది ఏమైనా మునుగోడులో ధర్మమే గెలిచిందన్నారు. దేశ్ కీ నేత కేసీఆర్ అని స్పష్టమైనదన్నారు. మునుగోడు విజయంతో టీఆర్ఎస్ వ్యాప్తంగా మరింత ఉత్సహం తో జైత్రయాత్ర కొనసాగిస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో బీజేపీ పై ఉన్న వ్యతిరేకత స్పష్టమైందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం 8 ఏండ్లలో చేసిన కనీవినీ ఎరుగని అభివృద్ధికి ప్రజలు బ్రహ్మరథం పట్టారని అన్నారు. కేసీఆర్ పాలనకే జైకొట్టారని నామ అన్నారు. రానున్న కాలంలో ఏ ఎన్నిక వచ్చినా గెలుపు టీఆర్ఎస్ దేనని మునుగోడుతో స్పష్టమైనదని నామ అన్నారు.

టీఆర్ఎస్ ఘన విజయం హర్షనీయం

- ఈ విజయం ముందే ఖాయమైంది
- కేసీఆర్ అమలు చేస్తున్న పథకాల పట్ల ప్రజలలో చాలా సానుకూలత వ్యక్తమవుతున్నది
- మునుగోడు విజయం పట్ల కేసీఆర్, కేటీఆర్,హరీష్ రావు, సీపీఐ,సీపీఎం, గులాబీ శ్రేణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు:ఎంపీ రవిచంద్ర

ఖమ్మంప్రతినిధి, నవంబర్ 6(విజయంన్యూస్): ఈ విజయం బీఆర్ఎస్ కు మరింత ఊపునిస్తుంది:ఎంపీ రవిచంద్ర హైదరాబాద్: మునుగోడు నియోజకవర్గంలో టీఆర్ఎస్ ఘన విజయం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయం నామినేషన్ కు ముందే ఖాయమైందని, ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల పట్ల ప్రజలలో చాలా సానుకూలత వ్యక్తమవుతున్నదన్నారు. చాలా కాలం ఫ్లోరోసిస్ బాధితులుగా ఉన్న తాము కేసీఆర్ అందిస్తున్న పరిశుద్ధమైన తాగునీళ్లతో ఆరోగ్యంగా,సుఖ సంతోషాలతో జీవిస్తున్నామని ఈ తీర్పుతో మునుగోడు ప్రజలు ప్రపంచానికి చాటి చెప్పారని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రులు కేటీఆర్,హరీష్ రావులను రవిచంద్ర కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఈ ఉప ఎన్నికల్లో గెలిచిన ప్రభాకర్ రెడ్డికి,అందుకు కృషి చేసిన టీఆర్ఎస్, సీపీఐ, సీపీఎం నాయకులు,కార్యకర్తలు, శ్రేణులకు రవిచంద్ర శుభాకాంక్షలు తెలిపారు. మునుగోడు ప్రజలు టీఆర్ఎస్ కు అందించిన ఈ విజయం జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ బలోపేతం దోహదం చేస్తుందని వద్దిరాజు వ్యాఖ్యానించారు.

తెలంగాణ ప్రజలు కేసీఆర్ వెంటే అని...
మరో మారు నిరూపితం అయ్యింది..

- మునుగోడు విజయం సీయం కేసీఆర్ నాయకత్వంపై ఉన్న విశ్వాసానికి నిదర్శనం.
- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని మరోసారి స్పష్టమైంది.
- బీఆర్ఎస్ జైత్రయాత్రకు మునుగోడు గెలుపే నాంది కానుంది.
- కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

(ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్): మునుగోడు ఉప ఎన్నికలో టీఆర్ఎస్ గెలుపొందడం పట్ల రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మునుగోడు విజయం ద్వారా ప్రజలకు ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వం పైన ఉన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని, గత కొంతకాలంగా నిరూపించారని మంత్రి పువ్వాడ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీ దేశ వ్యాప్త జైత్రయాత్రకు మునుగోడు గెలుపే నాంది కానుందని, దేశ రాజకీయాలలో ముందుకు నడిచేందుకు మునుగోడు విజయం ద్వారా ప్రజలు తమ ఆమోదం తెలిపారని పేర్కొన్నారు. దేశ రాజకీయాల్లో కూడా సీయం కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ఖచ్చితంగా ప్రధాన పాత్ర పోషించనుందని, ఈ దేశానికి తెలంగాణ ఒక దిక్సూచిగా నిలవనుందని స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీలకు స్థానం లేదని, తెలంగాణలో ఉన్నది టీఆర్ఎస్ మాత్రమే అని మరోసారి నిరూపితమైందన్నారు.

టీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన ఖమ్మం ప్రజాప్రతినిధులకు, కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, టీఆర్ఎస్ శ్రేణులకు పేరుపేరునా దన్యవాదాలు తెలిపారు. మునుగోడులో విజయం సాధించి ఎమ్మేల్యేగా గెలుపొందిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం నగరంలో తెరాస శ్రేణుల భారీ ర్యాలీ..

మునుగోడు ఉపఎన్నికల్లో తెరాస అభ్యర్థి కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపును పురస్కరించుకుని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఖమ్మం నగర కమిటి అధ్వర్యంలో నగరంలో మోటార్ సైకిల్స్ తో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. శ్రేణులు ఆనందోత్సవాల నడుమ బాణాసంచా కాలుస్తూ.. మిఠాయిలు తినిపించుకుంటు సంబరాలు జరుపుకున్నారు. అన్ని ప్రధాన కూడళ్లో బాణసంచా కాల్చి జై తెలంగాణ.. జై కేసీఆర్.. జై పువ్వాడ అంటూ నినాదాలు చేశారు. వీడీవోఎస్ కాలనీ లోని మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయం నుండి ఇల్లందు సర్కిల్, కలెక్టరేట్, జడ్పీ సర్కిల్, జమ్మిబండ, చెరువు బజార్, బొనకల్ %ఇ% రోడ్, చర్చ్ కాంపౌండ్, జహీర్ పురా పార్క్, కిన్నెరసాని, గాంధీ చౌక్, పీఎస్ఆర్ రోడ్, గుంటి మల్లేశ్వరస్వామి దేవాలయం, నయాబజార్, జూబ్లీ క్లబ్, మయూరి సెంటర్ పాత బస్ స్టాండ్, పాత %హ×జ% ఆఫీస్ మీదగా తెరాస జిల్లా పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శ్రేణులు బాణసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేశారు. రంగులు చల్లుకుని సంబరాలు జరుపుకున్నారు.

ప్రభుత్వంపై ప్రతిపక్షాలు చేసిన విమర్శలకు ప్రజలే ఓట్ల రూపంలో సమాధానం చెప్పారన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా ఎప్పటికీ ధర్మంమే గెలుస్తుందని మునుగోడు ప్రజలు

సీఎం కేసిఆర్‌తోనే తెలంగాణ ప్రజలు

- మునుగోడులో టిఆర్ఎస్ గెలుపే నిదర్శనం
- గుజరాతీ గులాంలకు తెలంగాణ ఆత్మగౌరవానికి జరిగిన పోరాటంలో తెలంగాణ ఘన విజయం

కారేపల్లి నవంబర్6 (విజయం న్యూస్): మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాసా పార్టీ అభ్యర్థి ప్రభాకర్ రెడ్డి భారీ ఘనవిజయం సాధించడం పట్ల వైరా నియోజకవర్గం ఎమ్మెల్యే లావుడియ రాములు నాయక్ ఆదేశానుసారం కారేపల్లి మండల కేంద్రంలో ఆదివారం బ్యాండ్ మేళంతో, పటాకులు పేల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు జరుపుకున్న టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గుజరాత్ గులాంలకు తెలంగాణ ప్రజల ఆత్మగౌరానికి జరిగిన పోరాటంలో ఘన విజయాన్ని తెలంగాణ ప్రజలు సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసీఆర్ వేంటే ఉన్నారని రుజువైందని అన్నారు. దేశంలోని ఎక్కడ లేని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలు చేస్తున్న గుజరాత్ గులాములు నేడు వాటికి అడ్డుకట్ట వేయాలని ఎన్నో కుట్రలు పన్నిన విఫలమయ్యారని అన్నారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాంబాబు అజ్మీర వీరన్నలు, జెడ్పీటీసీ వాంకుడోత్ జగన్ నాయక్, ఎంపీటీసీ జడల వసంత, సర్పంచ్ బానోత్ కుమార్, కారేపల్లి సంత చైర్మన్ మల్లెల నాగేశ్వరరావు, కో ఆప్షన్ ఎండీ హనీఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నరేష్, సొసైటీ డైరెక్టర్ దేగల ఉపేందర్, నాయకులు ముత్యాల సత్యనారాయణ, నర్సింగ్ శ్రీని వాస్, అడపా పుల్లారావు, గుడిపూడి నరసయ్య, మండల ఉపాధ్యక్షు రాలు పప్పుల నిర్మల, మండల మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, యూత్ ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి, శాఖాధాన చైర్మన్ షేక్ సఫి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు పిల్లి వెంకటేశ్వర్లు మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు తిప్పరపు నాగేంద్ర బాబు, గ్రామశాఖ అధ్యక్షులు బానోత్ వీరన్న(చక్రం), భాస్కర్, జాల సాంబ, తెలంగాణా ఉద్యమ కారుడు జూపల్లి రాము, అదేర్ల రామరావు, తోగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విజయం
ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం
జిల్లా అనుబంధం

జర్నలిస్టులకు అండగా టియుడబ్ల్యూజే (టీజేఎఫ్)

- అనారోగ్యంతో ఉన్న జర్నలిస్టుకు ఆర్థిక సాయం
- యూనియన్ నేతల విజ్ఞప్తితో దాతృత్వం చాటుకున్న కవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషాకిరణ్ కుమార్
- 20వేల ఆర్థిక సాయం అందించిన ఉషాకిరణ్

ఖమ్మం, నవంబర్ 6: అనారోగ్యంతో ఉండి, హైదరాబాద్ అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందిన జర్నలిస్ట్ కి టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) అండగా నిలిచింది. సీనియర్ జర్నలిస్ట్ పేరబోయిన తిరుపతిరావు ఇటీవల అనారోగ్యం బారిన పడ్డారు. హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో చికిత్స పొంది తిరిగి ఖమ్మం చేరుకున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతూ అనారోగ్య సమస్యలతో సతమతమవుతున్న తిరుపతిరావును ఆదుకునేందుకు టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) ముందుకొచ్చింది. జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ గారి విజ్ఞప్తి మేరకు స్పందించిన కవిత విద్యాసంస్థల చైర్మన్ పారుపల్లి ఉషా కిరణ్ కుమార్ గారు తిరుపతిరావు వైద్య సేవలకు అవసరమైన 20000 రూపాయలు నగదును అందజేశారు. యూనియన్ నేతలతో కలిసి ఖానాపురంలోని తిరుపతిరావు ఇంటికి వెళ్లి పరామర్శించారు. వైద్యం చేయించుకోవాలని, అండగా తామంతా ఉన్నామని యూనియన్ నేతలు తిరుపతిరావుకు ధైర్యం చెప్పారు. ఎలాంటి సాయం అందించేందుకు అయినా సిద్ధంగా ఉన్నామని, అధైర్య పడవద్దని భరోసా నింపారు. తిరుపతిరావుకు ఆపరేషన్ అవసరం పడుతుందని తెలుసుకున్న యూనియన్ నాయకులు హైదరాబాదులోనూ తగిన వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఆర్థికంగా ఆ కుటుంబం ఇబ్బంది పడకుండా, వైద్య పరంగాను ఆదుకునే విధంగా అధికారులు, ప్రజాప్రతినిదులతో మాట్లాడి మరింత సాయం అందిస్తామని తెలిపారు. ఖానాపురంలోని తిరుపతిరావు ఇంటికి వెళ్లిన వారిలో టీయూడబ్ల్యూజే టీజేఎఫ్ ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, సాంబశివరావు, ప్రశాంత్ రెడ్డి, యూనియన్ బాధ్యులు చిర్రా రవి, రజనీకాంత్, రామిశెట్టి విజేత, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను
కాలరాస్తున్న కమలం ప్రభుత్వం

కల్లూరు నవంబర్ 06 (విజయం న్యూస్): కల్లూరు పట్టణంలో నిర్వహించిన సి.ఐ.టి. యు.మండల ఆరో మహాసభకు గంపల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు విఠల్ రావు మాట్లాడుతూ..దేశంలో కార్మిక చట్టాలను కాలరాస్తూ,అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కోట్లాదిమంది కార్మికుల సంక్షేమా న్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం గాలికి వదిలే సి కార్పొరేట్లకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ రంగ సంస్థల నిర్వీర్యం చేస్తుందని అన్నారు. మండలంలో ఉన్న కార్మికులందరినీ ఏకం చేసి భవిష్యత్ కార్యక్రమాలను నూతన సభ్యులు విజయవంతం చేస్తారని అన్నారు. నూతన కమిటీని ఎన్నుకొని గంపల శ్రీనివాస రావను కన్వీనర్,గా ఇంటి.శ్రీనివాసరావు లను కో కన్వీనర్లుగా ఎన్నుకున్నట్లు తెలిపా రు.కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణార్జున్, సిఐటి యు పెనుబల్లి మండల కో కన్వీనర్ బెజవాడ సాయి శేషు,జి.శ్రీనివాసరావు,కృష్ణారెడ్డి,వెం కటరెడ్డి,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి మండల కేంద్రంలో
తెరాస విజయోత్సవ సంబరాలు

కూసుమంచి, నవంబర్ 6(విజయంన్యూస్): మునుగోడు ఉప ఎన్నికల్లో తెరాస అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా పాలేరులో తెరాస శ్రేణులు భారీ సంబరాలు జరుపుకున్నారు. పాలేరు శాసనసభ్యులు శ్రీ కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు కూసుమంచి మండల పార్టీ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఆధ్వర్యంలో అధ్యక్ష

కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసిఫ్ పాషా, కో ఆప్షన్ సభ్యులు అల్లీ సర్పంచ్ కొండ సత్యం, బానోత్ నాగేశ్వరావు,బానోత్ కిషన్ నాయక్ జరుపుల పిప్లి బిక్షం నాయక్, మహిళా అధ్యక్షురాలు అలివేలమ్మ, ఎంపీటీసీ అంబాల ఉమా శీను, ఉడుగు జ్యోతి వెంకటేశ్వర్లు ex మండల పార్టీ అధ్యక్షులు చాట్ల పరుశురాం సోషల్ మీడియా అధ్యక్షుడు వడ్త్యా బాలకృష్ణ, ST సెల్ కోటి జాదవ్ BC సెల్ నూకల మల్లయ్య గ్రామ శాఖ అధ్యక్షులు సీతారాములు, వడ్త్యా రామూర్తి, బజార్, దాసరి బాలకృష్ణ, బానోత్ శ్రీను, వడ్త్యా శివాజీ, నారాయణ ,సిపిఎం నాయకులు వెంకన్న, వెంకటేశ్వర్లు, నాగి రెడ్డి, మక్కపల్లి రామకృష్ణ యాదవ్, కట్ల నాగేశ్వరావు, నాగేష్, ప్రసాద్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిశాల గోపి, శ్రీనివాసరావు,వడ్త్యా రాజేష్,జహంగీర్,రవి పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఏన్కూరులో టిఆర్ఎస్ సంబరాలు

ఏన్కూరు, నవంబర్ 6(విజయం న్యూస్): మునుగోడులో టిఆర్ఎస్ విజయం సాధించడం పట్ల మండల టిఆర్ఎస్ నాయకులు ఆదివారం సంబరాలు నిర్వహించారు. ప్రధాన సెంటర్ లో బాణాసంచా కాల్చి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ భూక్య లాలు నాయక్, రైతు సమితి అధ్యక్షులు మేడా ధర్మారావు, పార్టీ ఉపాధ్యక్షుడు పూర్ణకంటి మైసారావు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు జెర్రిపోతుల సుందర్ రావు, బీసీ సెల్ అధ్యక్షుడు దేశిని గణేష్, గ్రామశాఖ అధ్యక్షుడు ఇవ్వూరి సైదులు, గిద్దిగిరి సత్యనారాయణ, కట్ట సత్యనారాయణ, భూక్య చందులాల్, భూక్య వినోద్, వెంకట్టప్పయ్య, ఉప సర్పంచ్ మజీద్ ఖాన్, నల్లమల్ల శివ కుమార్, చందమామ నర్సింహారావు, తంబళ్ల రవి, కుశిన్ని రోషయ్య, పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల గేటు ముందు ఆందోళన నిర్వహిస్తున్న విద్యార్థినులు

కామేపల్లి ఆశ్రమ పాఠశాల విద్యార్థినులతో మాట్లాడుతున్న పోలీసులు

మా సార్ ఆకస్మిక బదిలీ రద్దు చేయాలి

- పోలీసులు నచ్చజెప్పిన వినిపించుకొని విద్యార్థినులు
- ఖమ్మం డిడి హామీతో ఆందోళన విరమణ

కామేపల్లి నవంబర్ 06(విజయం న్యూస్): మా సార్ ఆకస్మికంగా బదిలీ వెంటనే రద్దు చేయాలని విద్యార్థినులు ఆదివారం ఆందోళన సంఘటన కామేపల్లి ఎస్టీ బాలికల ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలలో చోటుచేసుకుంది. ఈవివరాలు ఇలా ఉన్నాయి కారేపల్లి మండలం రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాల నుండి గత ఏడాది క్రితం ఈ ఆశ్రమ పాఠశాలకు హెచ్ఎంగా డిప్యూటేషన్‌పై నాగేశ్వరావు వచ్చారు. ఆయన విద్యార్థినులపై ప్రత్యేక దృష్టి సారించి గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎస్ ఎస్ సి ఫలితాల్లో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించారు. ఏడాది కాలంలో ఈ పాఠశాల రూపు రేఖలు పూర్తి గా మార్చారు.ఈ ఏడాది 100 ప్రవేశాలు జరగడంలో హెచ్ఎం పాత్ర మరువలేనిదని చెప్పవచ్చు . శనివారం ఈ హెచ్ఎం ను ఆకస్మికంగా బదిలీ చేయడంతో విద్యార్థులు మీరెల్లొద్దంటూ కన్నీరు పెట్టుకుంటూ అడ్డుకున్నారు. ఇటీవల ఈ పాఠశాలలో మెనూ సక్రమంగా అమలు కాక పోవటంతో విద్యార్థినులు ఆందోళనకు వారికి హెచ్ఎం అండగా నిలిచారు. దీంతో హెచ్ఎంను కావాలనే కొందరు బదిలీ చేయించారని విద్యార్థినుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థినుల ఆందోళన వద్దకు చేరుకున్న పోలీసులు వారికి ఎంత నచ్చచెప్పినా వినకపోవడంతో ఖమ్మం డిడి కృష్ణ నాయక్‌తో విద్యార్థులతో ఫోన్లో మాట్లాడించారు తమ హెచ్ఎంను తిరిగి పంపిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

నిరుపేదలంటే సర్కార్‌కు ఎందుకు నిర్లక్ష్యం

- అభివృద్ధి పేరుతో పేదలకు గూడు లేకుండా చేస్తారా..?
- పునరావాసం కల్పించిన తర్వాతే ఇండ్లు తొలగించాలి
- ఇల్లు కోల్పోతున్న వారందరికీ వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లివ్వండి
- ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన పీసీసీ మెంబర్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మొహమ్మద్ జావిద్
- 48వ డివిజన్లోని అంబేడ్కర్ కాలనీ సందర్శించిన ఖమ్మం నగర అధ్యక్షులు పిసిసి మెంబర్ మహ్మద్ జావిద్.

ఖమ్మం, నవంబర్ 6(విజయంన్యూస్): నిరుపేదలంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిన్న చూపు అని నిరుపేదల సమస్యలను పరిష్కరించకుండా అభివృద్ధి పేరుతో రోడ్డున పడేసే పరిస్థితి ఆ రెండు ప్రభుత్వాలు తీసుకొస్తున్నాయని పిసిసి మెంబర్ ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ జావిద్ ఆరోపించారు.

ఖమ్మం నగరం లోని 48వ డివిజన్లోనీ అంబేద్కర్ నగర్ కాలనీ లో రైల్వే మూడో లైన్ పనులు మొదలుపెట్టబోతున్నందున అక్కడి ప్రాంత ప్రజలకు రైల్వే అధికారులు ఆ కాలనీ ప్రాంత వాసులను ఇష్టారాజ్యంగా ఖాళీ చేయిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఖమ్మం నగర కాంగ్రెస్ కమిటీ బాధ్యులు ఆ కాలనీ సందర్శించారు. అక్కడికి వెళ్ళిన కాంగ్రెస్ నేతలకు స్థానిక ప్రజలు తమ గోడును వెల్లబుచ్చారు. కొంతమంది కన్నీరుమున్నీరై య్యారు. ఈ ప్రాంత ప్రజలు గత 40 సంవత్సరాలు గా ఈ ప్రాంతం లో నివాసం ఉంటున్నామని, ఉన్న పలం గా మమ్మల్ని వెళ్ళగొడితే పరిస్థితి ఏంటని,ఎక్కడికి వేళ్లలో అర్థం కావడం లేదు అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాకు అండగా ఉండాలని కాంగ్రెస్ నేతలను కోరారు. ఈ సందర్భంగా మొహమ్మద్ జావిద్ ప్రజలను ఓదార్చుతూ కచ్చితంగా మీకు న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని హామినిచ్చారు. ఈ ప్రాంతంలో గతంలో ప్రభుత్వం పొజిషన్ సర్టిఫికెట్ ఇచ్చిందని, అలాగే



మిషన్ భగీరథ వాటర్, మున్సిపల్ టాక్స్, వాటర్ టాక్స్, ఎలక్ట్రిసిటీ మీటర్ అన్ని వచ్చినప్పటికీ ఇప్పుడు ఈ రకంగా చేయటమేంటని ప్రశ్నించారు. అక్కడి ప్రాంత ప్రజలను ప్రభుత్వం అదుకోవాలని డిమాండ్ చేశారు. ఇట్టి సమస్యను ప్రభుత్వం కల్పించుకుని తక్షణమే వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మాణం చేసి ఇవ్వాలని, లేదంటే రాజీవ్ స్వగృహలో పునరావాసం కల్పించి వారికి తగిన నష్టపరిహారం కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ నాయకులు బిహెచ్ రబ్బాని, ఏలూరు రవి, సురేందర్ రెడ్డి, నగర ఓబీసీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, 46వ డివిజన్ అధ్యక్షులు రాజ్జీ, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు పట్ల
టిబిజికెయస్ కార్యాలయంలో సంబరాలు...

మణుగూరు నవంబర్ 6 (విజయం న్యూస్): దేశంలో బి జె పి దుర్మార్గపు పాలన ను ఎదిరించే నాయకుడు కావాలని దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని బిజేపి ని ఎదిరించి ధైర్యంగా నిలిచే నాయకుడు కేసిఆర్

మాత్రమే అని దేశ ప్రజలు విశ్వసిస్తూన్నారని ఆ దిశగా బి.ఆర్.ఏస్ అవతరించిన మొదటి దశలోనే మునుగోడుతో విజయ డంక మోగించడం శుభ పరిణామం అని మణుగూరు టి బి జి కె యస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వూకంటి.ప్రభాకర రావు తెలిపారు.

మునుగోడు ఉప ఎన్నికల్లో బి.ఆర్.ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల. ప్రభాకర రెడ్డి 10 వేల పైగా మెజారిటీతో గెలిచిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని పీవీ కాలనీలోని జయశంకర్ సార్ టి బి జి కె యస్ భవనంలో సంబరాలు జరుపుకున్నారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. బిజెపి ప్రభుత్వం మునుగోడులో గెలవడానికి అనేక అరాచకాలకు, అక్రమాలకు పాల్పడిన తెలంగాణ ప్రజలు కేసిఆర్ పాలనకు అండగా నిలవడం అభినందనీయమన్నారు.. కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు ఉన్నారనే విషయాన్ని మునుగోడు ప్రజానీకం తేల్చి చెప్పిందన్నారులి.లిఈ కార్యక్రమం లో వీర భద్రయ్య, కాపా శివాజీ, బానోత్ కృష్ణ, ఏస్. వి యస్ ఎన్ వర్మ ఫిట్ సెక్రటరీ లు నాగెల్లి, ఈసం. శ్రీను, తమ్మినేని శ్రీను, రామరావు, పీక శంకర్, కలగూర. శంకర్, గాలిబ్ పాషా, హనుమంతరావు, సెక్యూరిటీ రమేశ్, మునిగెల. నాగేశ్వర రావు మరియు టి బి జి కె యస్ శ్రేణులు పాల్గొన్నారు.

విప్లవ వీరులకు మరణం లేదు

రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు "అవునూరి మదన్న"

తిరుమలాయపాలెం, నవంబర్ 6 (విజయం న్యూస్): తిరుమలాయపాలెం మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో అమరవీరుల సంస్మరణ బహిరంగ సభను నిర్వహించారు విప్లవ వీరులకు మరణం లేదు ప్రజలలో స్థిరస్థాయిగా బ్రతికే ఉంటారని ఇప్టు జాతీయ కార్యదర్శి అవునూరి మధు అన్నారు. భారత విప్లవోద్యమంలో నాటి నుండి నేటి వరకు జరిగిన వివిధ రూపాలలో తెలంగాణ సాయిద రైతాంగ పోరాటం, గోదావరి లోయ ప్రతిఘటన పోరాటం, భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, సారా ఉద్యమానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో అనేకమంది అమరవీరులు తమ విలువైన ప్రాణాలను బలి ఇచ్చారని ఉద్యమాలలో అమరవీరులు అసువులు బాసినారని వారిని గుర్తు చేసుకొని వారి ఆశయాలు కొనసాగించడం అంటేనే వారికి నిజమైన నివాళులర్పించడం అని అన్నారు విప్లవోద్యమంలో ఈ ప్రాంతానికి చెందిన నాయకులు శ్రీపాద శ్రీహరి, రాయల రవి, ఏలూరి సీతారామయ్య, వున్నం పిచ్చమ్మ, కందాల నరసింహారెడ్డి, కల్లూరు వాసయ్య, సర్వదేవభట్ల రామనాథం,రాయల వెంకటనారాయణ లాంటి ఎందరో అమరవీరులు ఈ ప్రాంత%శీ% వారే అని అన్నారు దేశంలో బిజెపి పాసిస్తూ విధానం కొనసాగుతుందని అనేక చట్టాల పేరుతోనే పేద ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నటువంటి కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ హక్కులకు హరించే చట్టాలు తీసుకువచ్చి భూములను లాక్కునే ప్రయత్నం చేస్తుందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని లేకపోతే రైతాంగ ఉద్యమంలో నల్ల చట్టాలను వెనుకకు తీసుకునే వరకు రైతులు దశల వారి కార్యక్రమం నిర్వహించారని ఆ తరహా ఉద్యమం నిర్వహించాల్సిన పరిస్థితి నేడు వస్తుందని హెచ్చరించారు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు మాట్లాడుతూ దేశంలో వర్గ రహిత సమాజాన్ని నిర్మించడం కోసం పదిహేను వేల మంది అమరవీరులు రక్తాన్ని చిందించి చనిపోయారని వారి ఆశయాలు ముందుగా తీసుకెళ్లాలని వారిని స్మరిస్తూ జోహార్లు అర్పించారు.

ఇటీవల కాలంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి కొంత మంది పక్కకు పోయి ప్రజాపంథా పార్టీని పెట్టుకొని వారి మనుగడ కొనసాగిస్తున్న పోటు రంగారావు, నడిపిస్తున్న పార్టీ వ్యతిరేక విధానాలను వివరించారు. విప్లవోద్యమాన్ని, విప్లవ సిద్ధాంతాన్ని, విప్లవోద్యమంలో మరణించిన వారి త్యాగాలను తూట్లు పొడిచే విధంగా కొంత స్వార్థపరశుక్తులుగా తయార య్యేటటువంటి వారు ఉన్నారు ఈ ప్రాంతంలో దొరలకు, భూస్వాములకు ,దోపిడీ, పీడనకు వ్యతిరేకంగా భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో ముందుండి నడిచిన ప్రాంతం, అటువంటి ప్రాంతంలో విప్లవం పేరుతోటి విప్లవజండా ముసుగులో పోటు రంగారావు నాయకత్వాన మొత్తం ఈ విప్లవోద్యమాన్ని సర్వనాశనం చేసినటువంటి యొక్క స్థితిని చూస్తున్నాం అన్నారు

ఇక్కడ ఒకప్పుడు విప్లవ పార్టీ అంటే కామ్రేడ్ రవన్న నాయకత్వంలో ఈ ప్రాంతం ఉద్యమాల గడ్డగా పేర్కొన్నారు పోటు రంగారావుకి నాయకత్వం అప్పచెప్పిన తర్వాత ఈ ఉద్యమాన్ని ఎవరు చేతిలో పెట్టాడు గ్రానైట్ ఫ్యాక్టరీలు రియల్ ఎస్టేట్ దందాలు చేసే వారి చేతుల్లోకి పార్టీని అప్పజెప్పి ఖమ్మంలో ఉన్నటువంటి ఆఫీస్ని రియల్ ఎస్టేట్ దందా కార్యాలయంగా

మార్చాడని పంచాయతీల ఆఫీసు అనేది వాస్తవం కాదా ప్రజలు పరిశీల చేయాలని అన్నారు

గతంలో కొంతమంది నాయకులు బండి రమేష్, నున్న నాగేశ్వరరావు, రామచంద్రరావు.ఈ పార్టీ నుంచి వెళ్లిపోవడం జరిగింది ఈయన సద్దకుడు పేరుతో నడిపించినటువంటి చిట్టిపండు వ్యాపారం సరైన పద్ధతి కాదు అని అడిగినందుకే వారిని ఖమ్మంలో ఉన్న రెండు పార్టీ ఆఫీసులలో ఒక ఆఫీసు మా పార్టీకి ఇవ్వాలని అదేవిధంగా ఇల్లందులో ఉన్న రెండు ఆఫీసులు కూడా ఒక ఆఫీసు మీకు ఇవ్వటం జరుగుతుందని ఇట్లాంటి చర్చలు శాంతియుతంగా పంపకాలు జరగాలని హెచ్చరించారు లేని పక్షంలో కార్యకర్తలు పార్టీ శ్రేణులు ఆక్రమించుకోవడం తప్పదని అన్నారు

రంగారావు ఆస్తులు ఎన్ని ఉన్నాయో బహిరంగంగా ప్రకటించాలి మధు ఆస్తులు ఎన్ని ఉన్నా బహిరంగంగా ప్రకటిస్తా నేను జీవించటానికి, ఉండటానికి, కనీసం గూడు లేదని పార్టీ ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు తీసుకెళుతున్నామని కానీ మీ ఆస్తులు ఆకాశాన్ని అంటాయని ఏసీ కార్లలో తిరుగుతూ కమర్షియల్ రాజకీయ ఉపన్యాసాలు ఇస్తూ ప్రజలను ఇంకా మోసం చేస్తున్నారు అన్నారు.

గత చరిత్ర పరిశీలన చేస్తే పార్టీ జిల్లా కార్యదర్శిగా ఉంటూ అడివిలోకి రావాలని నిర్ణయం చేస్తే ఒక్కరోజు కూడా అడివిలో వచ్చి నిద్ర పోనటు వంటి నువ్వు అడవి ఉద్యమాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉన్నదని విమర్శించాడు కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకుల అరుణోదయ నాగన్న, జిల్లా కార్యదర్శి మండుల రాజేంద్ర ప్రసాద్, పాలేరు డివిజన్ కార్యదర్శి వెంకట్రామిరెడ్డి, తిరుమలయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, షేక్ షబ్బీర్, ఎస్ కె .సుభాన్, గ్రామ కార్యదర్శి గాదె రామదాసు, కూసు చంద్రయ్య,గొర్రెపాటి వీరస్వామి, ఆచ్చ ఉప్పలయ్య,శ్రీనివాసరెడ్డి ,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 13న యాదవ వన సమారాధన కార్యక్రమంను జయప్రదం చేయండి

ఖమ్మం జిల్లాఅఖిల భారత యాదవ మహాసభ నాయకులు

కూసుమంచి, నవంబర్ 6(విజయంన్యూస్): 100 సంవత్సరాల చరిత్ర కలిగిన అఖిల భారత మహాసభ యాదవులలో స్ఫూర్తి నింపి, యాదవుల ఐక్యతకు కృషి చేసిందని, ఎంతోమంది మేధావులను, రాజకీయ నాయ కులను తయారు చేసిందని, దేశ రాజకీయాల ను ప్రభావితం చేయగల సత్తా అఖిల భారత యాదవ మహాసభకు మాత్రమే ఉందని నాయకులు పేర్కొన్నారు. ఈనెల 13నఖమ్మం చెరుకూరి గార్డెన్స్ లో జరిగే యాదవ వనసమారాధన కార్యక్రమ నిర్వహణ కొరకు జరిగిన ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఎస్వీఎస్ జూనియర్ కాలేజ్ కూసుమంచిలో జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారి సింహాద్రి యాదవ్,పాల్గొని యాదవులంతా సంఘటితం కావాలని, ఇప్పటివరకు యాదవుల కోసమే కాకుండా తమ స్వార్థం కోసం రాజకీయ సంఘం కోసం చేసిన వారు మనలో మనకే చీలికలు తెచ్చి ఐక్యతను భంగపరచడానికి ప్రయత్నించే వారిని, ప్రోత్సహించే వారిని, నిలదీయా ల్సిన అవసరం ఉందని, పిలుపునిచ్చారు. రాబోయే రోజులలో అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రాజకీయ శిక్షణ తరగతులు, యాదవ చైతన్య సభలు నిర్వహించబడతాయని,, ఖమ్మం జిల్లా అఖిల భారత యాదవ మహాసభగాని, గొర్రెల పెంపకం దారుల సహకార యూని యన్ నాయకులుగానీ, ఎలాంటి స్వార్థం లేకుండా ఏ పైసా ఆశించ కుండాతమ సొంత డబ్బులతో దాదాపు 30 సంవత్సరాలకు పైగా యాదవులను సంఘటితం చేసి ఏకగ్రీవంగా ఉన్నారే తప్ప చీలికలు తీసుకు రాలేదని, ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు .. ఈనెల 13న అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరిగే యాదవ వన సమారాధన కార్యక్రమానికి జాతీయ,రాష్ట్ర నాయకులు పాల్గొంటారని,

కావున ప్రతి యాదవ కుటుంబం పాల్గొని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు దాసరి వెంకటేశ్వర్లు మండల యాదవ సంఘం నాయకులు దాసరి శ్రీను, బాలినేని శ్రీశైలం యాదవ్, భారీ సురేష్, చిన్న వెంకటరమణ యాదగిరి,భారీ నాగరాజు, జంగిలి వెంకటేశ్వర్లు రాజుల రాజు,తెల్ల మేకల ఆంజనేయులు, కాకర్ల రాము తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ టవర్స్‌లో క'న్నీ'టి' సమస్యలే..

- వారం రోజులుగా నీళ్ల కోసం జనం తీవ్ర ఇబ్బందులు
- సమస్యలను పరిష్కరించలేని ప్రజాప్రతినిధులు సత్వరమే రాజీనామా చేయాలి
- నీటి సమస్యను పరిష్కరించకపోతే పోరాటం చేస్తాం
- కేసీఆర్ టవర్స్ లో పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్న మహమ్మద్ జావిద్

ఖమ్మం నగరం, నవంబర్ 6: తెలంగాణ ప్రభుత్వం పేదల కోసం నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్స్ (కేసీఆర్ టవర్స్)లో అన్ని సమస్యలే ఉన్నాయని, ప్రజల సమస్యలను పరిష్కరించే నాథుడే కరువైయ్యారని ఖమ్మం నగరం

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, పీసీసీ సభ్యుడు మహమ్మద్ జావిద్ ఆరోపించారు. కేసీఆర్ టవర్స్ లో ప్రజలందరు తాగేందుకు, వాడుకునేందుకు నీళ్లు లేవని, మోటర్ పనిచేయక వారం రోజులు అవుతున్న ఆ మోటర్ ను బాగు చేసే నాథుడే కరువైయ్యారని జావిద్ దుయ్యబట్టారు. ఆదివారం ఖమ్మం నగరంలోని కేసీఆర్ టడవర్స్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రజలు నీటి కష్టాలు పడుతున్నట్లుగా సమాచారం

తెలుసుకున్న కాండగ్రెస్ పార్టీ నాయకులు అక్కడ పర్యటించి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని, అధికార పార్టీ నాయకులు , కార్పోరేటర్లు మమ్మల్ని పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలను అడిగి తెలుసుకున్న జావిద్ ప్రభుత్వంపై, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పై మండిపడ్డారు. ప్రజలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇచ్చి, వాటిని పట్టించుకోకుండా, వారి ప్రజా సమస్యలను పట్టించుకోకుండా తిరుగుతున్న పరిస్థితి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలను పరిష్కరించకుండా ఇష్టానుసారంగా పరిపాలన చేస్తున్న ప్రజాప్రతినిధులు ఒక్కసారి కేసీఆర్ టటవర్స్ కు వచ్చి చూడాలని సూచించారు. తక్షమే అధికార పార్టీ ప్రజాప్రతినిధులు స్పందించి కేసీఆర్ టవర్స్ లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని, లేకపోతే ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తామని తెలిపారు. ప్రజల సమస్యలు పరిష్కరించలేని ప్రజాప్రతినిధులు రాజీనామాలు చేయాలని సూచించారు. ప్రజలకు అండగా ఉండే పార్టీ ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, ప్రజలందరు రాబోయే రోజుల్లో ప్రజాపక్షమైన కాంగ్రెస్ పార్టీని ఆశీర్విదిస్తే ప్రజల సమస్యలు లేకుండా చూస్తామని హామినిచ్చారు.

మునుగోడులో బిఆర్ఎస్ పార్టీ విజయంతో
లావుడియ రాములు నాయక్ ఆధ్వర్యంలో సంబరాలు

వైరా నవంబర్ 06 (విజయం న్యూస్): మునుగోడులో టిఆర్ఎస్ పార్టీ విజయదందబి మోగించిన సందర్భంగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ ఆధ్వర్యంలో వైరా పట్టణ

కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ ఘనంగా నిర్వహించడం జరిగింది

వైరా పట్టణంలో వైరా మున్సిపాలిటీ చైర్మెన్ సూతకాని జైపాల్ సహకారంతో వైరా పట్టణ అధ్యక్షులు దార్న రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన మునుగోడు టిఆర్ఎస్ పార్టీ విజయోత్సవ సభకు వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ ముఖ్యఅతిథిగా హాజరైనారు వారితోపాటు వామపక్ష నాయకులు బొంతు రాంబాబు మరియు ఎర్రబాబు తో కలసి ముందుగా వైరా పురవీధులలో బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది .తర్వాత ఏర్పాటుచేసిన సభలో ప్రజలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ అనివార్యంగా వచ్చినటువంటి మునుగోడు శాసనసభ ఎన్నికలలో అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్నటువంటి అనేక అభివృద్ధి కార్యక్రమం అమలు చేస్తున్నటువంటి కెసిఆర్ ప్రభుత్వానికి వారి ఆలోచనల విధానానికి వామపక్ష పార్టీలు సిపిఎం సిపిఐ తోడుగా ఉండి ఈరోజు దేశాన్ని అన్ని విధాలుగా సర్వ నాశనం చేస్తున్నటువంటి బిజెపి పార్టీని మట్టి కర్పించి ఈరోజు మునుగోడు గడ్డమీద టిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయడం జరిగింది. కావున రాబోయే రోజులలో కూడా ఈ రాష్ట్రంలో ఈ వైరా నియోజకవర్గంలో కూడా మరొకసారి తెలంగాణ జెండా ఎగర బోతుందని పునరుద్గాటించారు . ఇదే సందర్భంగా వామపక్ష నాయకులు బొంతు రాంబాబు మరియు ఎర్ర బాబు మాట్లాడుతూ మంచి ఆలోచనలతో ఉన్నటువంటి ఈ ప్రభుత్వానికి మా యొక్క సహాయ సహకారాలు ఎప్పుడు ఉంటాయని మతోన్మాదాన్ని సృష్టిస్తున్నటువంటి ఈ బీజేపీ ప్రభుత్వానికి కచ్చితంగా రాబోయే రోజులలొ బుద్ధి చెబుతామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు రాష్ట్ర మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మునిసిపల్ వైస్ చైర్మన్ మల్లపాటి సీతారాములు వైరా

మార్కెట్ చైర్మన్ బీడికే రత్నం వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు ఎంపీపీ వేల్పులు పావని జడ్పీ కోఆప్షన్ షేక్ లాల్ మహమ్మద్ వైరా మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు వైరా మండల సిపిఐ పార్టీ సెక్రెటరీ యామాల గోపాలరావు మండల సిపిఎం పార్టీ సెక్రెటరీ తోట, నాగేశ్వరరావు, సిపిఐ పార్టీ టౌన్ సెక్రెటరీ గారపాటి అశోక్, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జునరావు, మిషన్ భగీరథ రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల రవి ,చాపల సొసైటీ అధ్యక్షులు ఎస్ కే రహీం,కౌన్సిలర్స్ లక్ష్మీబాయి పవిత్ర కుమారి నాగేశ్వరరావు, పెద్ద మునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివాసరావు , వైరా టిఆర్ఎస్ పార్టీ మండల కోశాధికారి రత్నరాజు,గ్రామాల సర్పంచులు, ంపీటీసీలు, వైరా పట్టణ నాయకులు మోట పోతుల సురేష్ ,ఎదునూరి శ్రీనివాసరావు, పణితి సైదులు, కర్నాటి హనుమంతరావు, కన్నెగంటి హుస్సేన్, తనికెళ్ల ఎంపీటీసీ గుండ్ల కోటేష్, జిల్లా నాయకులు ఏలూరు శ్రీనివాసరావు, దొడ్డుపిన్ని రామారావు, చెరుకుమల్లి సురేష్, ఎక్స్ ఎంపీటీసీ తడికమల్లి నాగేశ్వరరావు, గోవిందపురం సర్పంచి బుద్ధ సురేష్, దేవాలయం చైర్మన్ మోరంపూడి బాబు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు షేక్ బీబా సాహెబ్, అప్పం సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోదుగు లక్ష్మయ్య, కోఆప్షన్ సభ్యులు షేక్ సైదా,గండగల పాడు యూత్ సభ్యులు జీవన్ ,రామారావు రామకృష్ణ , దాసరి శ్రీను ముత్తయ్య తదితరులు ఉన్నారు.

ఖమ్మం పార్టీ కార్యాలయంలో సంబురాలు

హాజరైన ఎమ్మెల్యే సండ్ర, ఎమ్మెల్సీ తాతామధుసూదన్

ఖమ్మం, నవంబర్ 6(విజయంన్యూస్): ఎన్నో రోజులుగా జరుగుతున్న రాజకీయ సమీకరణలు, వాటి భాగంగా జరిగిన మునుగోడు నియోజకవర్గ ఉప ఎన్నిక ఇవ్వాళ తెర లేపుతూ తెరాసా ఘన విజయం చాటి చెప్పిందని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, సీనియర్ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఆదివారం మును గోడు ఎన్నిక ఫలితాలు వచ్చిన సందర్భంగా ఖమ్మం జిల్లా తెరాసా పార్టీ కార్యాలయం నందు, ఖమ్మం తెరాసా పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూధన్, సత్తు పల్లి శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సంబురాలను నిర్వహించారు. రంగులు పూసుకుని, స్వీట్లు పంచుకుని సంబురం చేశారు. పెద్ద ఎత్తున్న నినాదాలు చేశారు.

టీఆర్ఎస్‌కు తిరుగు లేదని అన్నారు. వారి నియోజకవర్గ కార్యకర్తలు, మధిర నియోజకవర్గ కార్యకర్తలు, ఉద్యమ కారులు, ఖమ్మం నియోజక వర్గ కార్యకర్తలు, ఇల్లందు నియోజక వర్గ కార్యకర్తలు, పాలేరు నియోజకవర్గ కార్యకర్తలు వైరా నియోజకవర్గ కార్యకర్తలు కలిసి మిఠాయిలు తినిపించు కుంటు, రంగులు పూస్తు, నాట్యాలు చేస్తూ వారి యొక్క విజయోత్సవ ఆనందాన్ని పంచు కున్నారు.